ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07-06-2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం ఆధ్వర్యంలో వైద్య కళాశాల, విద్యా సంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు దండగా అని చెప్పిన ఈ యాసంగిలో ఆ ప్రాజెక్టు ద్వారానే రైతులు పంటలు పండించారని మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరిష్ రావు అన్నారు.
3. రాష్ట్ర వ్యాప్తంగా ఈద్ ఉల్ – అధా బక్రీద్ ను ముస్లింలు ఈ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
4. రాబోయే ఐదు రోజులు రాష్ట్రమంతటా తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షలు కురిసే అవకాశం ఉందని చెప్తూ... హైదరాబాద్ వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

------------------

సీఎం యాదగిరిగుట్ట

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం ఆధ్వర్యంలో వైద్య కళాశాల, విద్యా సంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీటీడీ అందిస్తున్న సేవలను స్పూర్తిగా తీసుకుని, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు ద్వారా విశిష్ట సేవలు

అందించేలా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని తిరుమలాపురంలో నిన్న జరిగిన 'ప్రజాపాలన – ప్రగతిబాట' కార్యక్రమంలో భాగంగా, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ టీటీడీ తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను YTDA ద్వారా అందిస్తామని తెలిపారు. యాదగిరిగుట్టపై భక్తులు నిద్రించాలనే సంప్రదాయాన్ని పునరుద్ధరించడమే కాకుండా, యాదగిరిగుట్ట అనే పూర్వపు పేరును తిరిగి పెట్టుకున్నామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**పీటీసీ**

---------------------

**కాళేశ్వరం-హరీశ్ రావు**

కాళేశ్వరం లేకుండానే పంటలు పండాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, కానీ ఈ ప్రాజెక్టుతోనే యాసంగిలో కూడా పంటలు పండాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఈ రోజు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరందించామని హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా తమ ప్రభుత్వం ఏర్పడిన 45 రోజుల్లోనే చర్చలు జరిపి ఒప్పించామని గుర్తు చేశారు. ప్రాజెక్టుకు మూడు వనరుల ద్వారా నీటి లభ్యత ఉందని, దీనితో వేలాది చెరువులు నింపవచ్చని పేర్కొన్నారు. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చని హరీశ్ రావు చెప్పారు.

**(డెస్క్)**

----------------------

**బక్రీద్**

రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు ఈ రోజు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారు. అన్ని జిల్లాల్లోని మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈద్ ఉల్ – అధా పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక అని ముఖ్యమంత్రి అన్నారు.

**(డెస్క్)**

-------------------------

**బక్రీద్-జిల్లాలు**

నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకాక్షించారు. రాజన్న సిరిసిల్ల, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, వనపర్తి, యాదాద్రి భువనగిరి, హన్మకొండ జిల్లా, జగిత్యాల జిల్లా, ఆసిఫాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాలోనూ బక్రీద్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

**(యాదాద్రి భువనగిరి, ఆసిఫాబాద్, సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, నల్లగొండ, వనపర్తి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్)**

-------------------------------

**Theme 3 - Environmental Transformation-07 0 2025 Midday**

**Special Feature: 11 years Of Govt - 07 0 2025 Morning:**

**NRT:**

సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా

విభాగం ప్రత్యేక కథనాల సిరీస్ ను ప్రసారం చేస్తోంది. స్వచ్ఛ ఇంధనం, వాతావరణ అంశాలలో ప్రపంచ నాయకత్వంపై ఈనాటి కథనం మీ కోసం.

***Voice cast:**

ప్రస్తుతం భారతదేశం సాధించిన స్వచ్ఛ, పునరుత్పాదక ఇంధన ప్రగతిపై వరంగల్ ఎన్ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ.....

**(బైట్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్)**

**NRT:**

'మన గ్రహం ఒక్కటే-కానీ మన ప్రయత్నాలు అనేకం కావాలని ప్రధానమంత్రి అన్నట్లుగా, 'సుస్థిరాభివృద్ధి అంటే కేవలం అదొక లక్ష్యం మాత్రమే కాదు – అదొక వాస్తవ ప్రగతి అని గత దశాబ్ద కాలపు మన దేశ ప్రస్థానం నిరూపించింది.

**(Desk)**

---------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**యోగా గురువు- మహబూబాబాద్**

ప్రస్తుత దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లాకు చెందిన యోగా గురువు ఉప్పల శ్రీనివాసులు అన్నారు. రోజు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు.

**(సౌండ్ బైట్ ఉప్పల శ్రీనివాసులు)**

**(మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి)**

--------------------

ఖమ్మం- షెడ్యూల్ బైట్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా సుపరిపాలన అందిస్తూ, దేశం ఆర్థికంగా ముందడుగు వేసేలా చూస్తోందని ఖమ్మం జిల్లాకు చెందిన రైతులు అన్నారు. ఉద్యానవన వ్యవసాయం చేస్తున్న మందడపుకు చెందిన రామారావు అనే రైతు ఆకాశవాణితో మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం ఒక పండుగలా మారిందన్నారు. రైతులకు సంబంధించి ఎన్నో పథకాలను కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు.

**(బైట్ రైతు రామారావు)**

(పీటీసీ ఖమ్మం)

--------------------------

**యోగా-కొత్తగూడెం**

ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యంగా జీవించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆయూష్ విభాగం యోగా శిక్షకురాలు కొచ్చెర్ల కమలారాణి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 25 నుంచి వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.

(బైట్ యోగ శిక్షకురాలు కొచ్చెర్ల కమలారాణి)

**(PTC-B.KGM)**

------------------------

వాతావరణం

రాబోయే ఐదు రోజు రోజుల రాష్ట్రమంతటా తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దాంతో అన్ని జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**పీఎస్**

-------------------------

**నాగర్ కర్నూల్- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ టౌన్, మండలం, తిమ్మాజిపేట మండలాలకు సమందించిన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, CMRF చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**(పీటీసీ, నాగర్ కర్నూల్ జిల్లా)**

-----------------------

**ఆసిఫాబాద్ -బడి బాట**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలో మూతపడిన పడిన బడులు తెరుచుకుంటున్నాయి. జిల్లాలో మొత్తం 32 పాఠశాలలు మూతపడినట్లు అధికారులు గుర్తించారు. ఆసిఫాబాద్ ఎంఈఓ సుభాష్ ఈరోజు మండలంలోని కొమ్ముగూడలోని పాఠశాలను తెరిపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**(పీటీసీ, ఆసిఫాబాద్)**

---------------------

**యాదాద్రి-భక్తులు**

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానానికి భక్తులు ఈ రోజు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పాల్గొంటూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. వేసవి సెలవులు చివరి దశకు చేరుకోవడంతో ప్రజలు కుటుంబ సమేతంగా ఆలయ దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల రద్దీ పెరిగింది. ఉచిత దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతోంది.

**(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)**

--------------------